
# ఉపాసన

జలంధర




**"ఊర్ధ్వ మూల మధః శాఖమ్"**
**సుస్వర మాధుర్యం అది.**

గబగబ పూజ ముగించి, "మంత్రహీనం.... క్రియా హీనం...." అని చెబుతూ అక్షింతలు, నీళ్లు వదిలాడు ఆ పెద్దాయన.

"అన్నీ అమెండ్‌మెంట్సే.... పూజలో కూడా..." అని మనస్సు నవ్వింది. పట్టు పంచతోనే గేటు దగ్గరకు పరుగులాంటి నడకతో వచ్చాడు వెంకట్రమణయ్య.

"జస్టిస్ వెంకట్రమణన్" - తెల్లటి పాలరాతి మీద ఎర్రటి అక్షరాలు.

ఆయన రిటైర్డ్ చీఫ్ జడ్జి. అమ్మా, నాన్న పెట్టిన శుభ్రమైన పేరు వెంకటరమణ మూర్తి. కానీ, జీవితంలో పైపైకి పోవాలంటే, పై అధికారంలో ఉన్న దాక్షిణాత్యులను సంతోషింప చెయ్యాలంటే, తానూ వాళ్ల "మంద మనిషినే" అని గుర్తు చేయడానికా అన్నట్లు పేరు మార్చుకున్నాడు లౌక్యంగా.

అడిగిన వారికి సంజాయిషీకి "న్యూమరాలజీ" వాడుకున్నాడు.

కంటికి చెయ్యి అడ్డం పెట్టుకుని, తూరుపు దిక్కుకు చూశాడు వెలుతురులో వెతుక్కుంటూ.

భగవద్గీత శ్లోకం చెప్పుకుంటూ దగ్గరగా వచ్చాడు ఆయన చూడా లనుకుంటున్న వ్యక్తి.

రెండు చేతులూ పైకెత్తి ఆకాశం వంక చూస్తూ, సుస్పష్టమైన ఉచ్చారణతో, సుస్వరంతో శ్లోకం చదువుతున్న ఆ వ్యక్తిని దగ్గరకు రానిచ్చి తేరిపార చూశాడు వెంకట్రమణయ్య. ఆజానుబాహువు, చక్కటి వర్చస్సు, మంచి ముఖ కవళికలు, చారెడు కళ్లు... తెల్లటి పంచ, పైన ఉత్తరీయం, చేతికి వేళ్లాడుతున్న సంచీ.

"నమస్కారం..." అప్రయత్నంగా అన్నాడు వెంకట్రామణయ్య అవతలి వ్యక్తి చిన్న వాడని మనసు చెవుతున్నా.

ప్రతి నమస్కారం చేసి చిరునవ్వు నవ్వా డతను. అతని వంకే చూస్తున్నాడు ఆయన. ఆయన రిటైర్ అయి, ఈ ఇంటికి మారిన వారం రోజులుగా ఈ మనిషి, ఈ సుస్వరం ఎవ రిదా? అన్న జిజ్ఞాసలో ఇవ్వాళ్టికి పట్టుకో గలిగాడు అతణ్ణి.

"మీ కేం కావాలి?" మెల్లగా అడిగాడు అతను. ఆ మాటల్లో మీకు పని లేకపోతే, నా దారికి అడ్డు తొలిగితే, నేను వెళ్లిపోతాను - అన్న ధ్వని ఉన్నది.

కానీ, వెంకట్రమణయ్యకు మాత్రం "ఏం కోరుకుంటున్నావు నువ్వు?" అని వరా లిచ్చే దేముళ్లా ఏమిటి ఆ ప్రశ్న అనిపించింది.

"అసలు మీ కేం కావాలని ఇలా ప్రొద్దున్నే భగవద్గీత శ్లోకాలు చదువుతూ...."

ఆయన ప్రశ్నను మధ్యలో ఆపడానికి అతను తన చేతి సంచీని చూపించాడు.

అందులో, బియ్యం, కాయగూరలు, డబ్బులు...

"అంటే... తిరిపెమా? క్షమించాలి. నా ఉద్దేశ్యం..."

"మీ రంత ఖంగారు పడటం ఎందుకు? దీని పేరు ఇదేగా..." అన్నాడు ఆ యువకుడు.

ఖంగు తిన్నాడు వెంకట్రమణయ్య.

"మీరు చూస్తే చదువుకున్న వారిలా ఉన్నారు. ఇలా.....?" మళ్లీ ప్రశ్నించాడు.

"చదువుకున్నంత మాత్రాన, చదువుకున్న వాడిలా బ్రతికే రోజులా ఇవి.?"

ఆ సమాధానం ఆయనకు అంతగా రుచించలేదు. ప్రతి కష్టపడలేని వాడూ, అదృష్టవంతుణ్ణి చూసి ఈ మాట అనడం సహజమైపోయింది.

"అది సరే.. మరి ఇది వృత్తి అనుకుంటే, నోరు తెరిచి భిచ్చం కావాలని అడగవేం? పైగా.. పైగా.. మీ కేం కావాలి అని మా బోటి వాళ్లను ప్రశ్నిస్తున్నారు. వీరముష్టి అంటే ఇదే నేమిటి?!" వెటకారంగా, తర్కం జోడించి కళ్లజోడు సవరించుకుంటూ అన్నాడు వెంకట్రమణయ్య. ఎంత రిటైర్ అయినా పదవి ఇచ్చిన 'పవరు' పొగరు అంత తొందరగా పోవు.

"ఎందుకు అడగడం?" నవ్వుతూ అన్నాడు అతను.

"మరి ఎలా?"

"అయ్యా! మనం పూర్తిగా మనని మనం నమ్ముకోము. ఎదుటి వాళ్లను నమ్మం. రాతిలో ఉండే కప్పకు కూడా నీరు ఏర్పరుస్తుంది సృష్టి శక్తి. నా కేం కావాలో, ఇవ్వాలో అలాగే మీ మనస్సుకూ తెలుస్తుంది. అడిగామనా చెట్టు కాయ కాస్తుంది?!"

"అంటే - మీరు వస్తారని గ్రహించుకుని, వాకిట్లో నిలబడి మీకు చెల్లుబడి చేయించుకోవా లనా?!" వెటకారంగా అన్నాడు వెంకట్రమణయ్య.

ఏ ఇంటి ముందూ ఒక్క నిముషం కన్నా ఆగడు, ఏదీ అడగడు అతను మరి.

మాట్లాడ లేదు ఆ యువకుడు. అతను మౌనం "'అంతేగా మరి" - అన్నట్లు అర్థమై తాటి ప్రమాణాన లేచాడు అసలే బ్లడ్ ప్రెషరు పేషెంటు అయిన ఆ పెద్దాయన.

"అంటే... అంటే... మీకు భిక్ష పెట్టడం కేవలం మా అదృష్టముంటే ప్రాప్తిస్తుం దనా తమరి ఉవాచ?!" - వ్యంగ్యంగా అడిగాడు.

సూటిగా చూశా డతను. ఎండ మెల్లి మెల్లిగా పెరుగుతోంది.

"నేను మీ ప్రాప్తం గురించి మాట్లాడ లేదు. నా ప్రాప్తం గురించే నా అక్కర... ఇలా ప్రతి గుమ్మం ముందూ నిలబడి, భగవద్గీత శ్లోకాలు చెప్పుకుంటూ, ఈ ఇంటి వారు చల్లగా ఉండాలి. ఈ ఇంట్లో 'పాజిటివ్ ఎనర్జీ' ఉండాలి అని ప్రార్థిస్తూ, ఇక్కడ ఉండే చెట్టూ, పుట్టా అన్నింటికీ తేజోశక్తిని, ప్రాణశక్తిని 'జనరేట్' చెయ్యమని 'మెసేజ్' ఇస్తూ నడిచిపోవడం నా ప్రాప్తం అనుకుంటాను.. నాకూ, నా ప్రవర్తనకూ మధ్య జరిగే 'సింథసిస్' ఈ సమర్పణ రూపం దాల్చచ్చుగా..." అన్నాడు ఆ యువకుడు జోలె చూపెడుతూ.

అవాక్కయిపోయాడు వెంకట్రమణయ్య. అతను చూపిస్తున్న జోలిలో వెయ్యడానికి తనవి రిక్త హస్తాలు.... తన దగ్గ రేమున్నది చెవులో తులసిదళం తప్ప?!

ఆ క్షణంలో ఆయనకు మెళ్లో ఉండే బంగారు గొలుసు, చేతికి ఉండే ఉంగరాలూ గుర్తుకు రావు.. అవి సంపద జాతికి చెందినవి. అవి దానానికి ఉపయోగించకూడదని సాంఘిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం చెప్పింది మరి.

అలా ఆలోచిస్తూనే పక్కకు తప్పుకోగానే, అతణ్ణి దాటుకుంటూ వడివడిగా అడుగులు వేస్తూ ఏవో శ్లోకాలు చదువుకుంటూ దాటి పోయాడు ఆ వింత వ్యక్తి.

తెలివి తెచ్చుకుని లోపలికి వెళ్లిన వెంకట్రమణయ్యకు మతి మతిలో లేదు... అతను, అతని రూపు, అతని మాటలు... ముగ్గు మీద పడిన సుస్పష్టమైన అతని నీడ...

ఏవో జ్ఞాపకాలు.. ఏ వేవో ఆలోచనలు.. ఎక్కడో చూసి నట్లుండే అతని రూపం.

సుష్టుగా టిఫెన్ తింటున్నా నాలుగు ఆధరవులూ వేసుకుని భోజనం చేస్తున్నా అతనే గుర్తుకు వస్తున్నాడు. ఆయన మనస్సులో ఉప్పొంగుతున్న ఎన్నో ఆలోచనలు మాటలుగా ఎవరితోనైనా పంచుకోవాలని ఉన్నది. కోడలితో చెప్పలేదు.

'తత్త్వమసి' అన్న వేదాంత గ్రంథం తీశాడు. 'ఉపనిషత్ సారం' పేజీలు తిరగేశాడు. తన లైబ్రరీ అంతా సర్దాడు. అందులో కొన్ని పుస్తకాలు తను "చాలా గొప్పవాడు" అన్న భ్రాంతితో



## శవాల పల్లకి

విరియాల లక్ష్మీవతి

ఈ క్షణంలో పండు తొడిమను వదిలి క్రిందపడుతుంది
అంతేగాని భూమి ఆకర్షణ శక్తిని వీడిపోదు
ఈ క్షణంలో ఆకాశం భూమ్మీదకు నీడలు జల్లుతుంది
అంతేగాని చెట్టు ఎంత మాత్రం నేలకూలదు.
ఈ క్షణంలో మతాల నాచుపావంచాల మీద
సంఘం జారి బోర్లాపడుతుంది
అంతేగాని శవాల కుత్తుకలు మొండాలని అతుక్కోవు
గోళం హింసలతో ఆకాశం కొయ్యకి వ్రేలాడుతుంది
మతం మీద మతం సవారీ చేసి కత్తులు ఝళిపిస్తుంది
గల్లీలో శవాలు మత సామరస్యం జపిస్తాయి
రాజకీయంలో శవాలు కౌటిల్యంతో స్నానం చేస్తాయి
తల దగ్గర దీపాలు ఉంచేలోగా గప్‌చిప్‌గా శవాలు
పల్లకీలు ఎక్కి ప్రభుత్వ శాణాలకి తరలి పోతాయి
శవాలకి కవిత్వంలాగ తనదయిన శిల్పం ఉంటుంది
శవాలు సమావేశం అయి 'మత సామరస్యం వర్థిల్లాలి' అంటాయి
ఆనాడు పుర ప్రముఖులంతా సిగ్గుతో తలలు దించుకుంటారని
నేను ఏ సాహితీ పత్రికలోనూ ప్రకటించను.
కావ్యంలో వ్యాఘ్రంలా పరుగులు తీసిన సంవిధానం
ఎంచక్కా కావ్యాన్నే ఫలహారం చేస్తుంది
అప్పుడు వెన్నెల మాట దేముడు ఎరుగు
చంద్రుడ్ని చూసినా చకోరాలు కిక్కురుమనవు.
ఈ లిప్తలో ఉదయం కొండ ఎక్కి పోతుంది
కాని సూర్యుడు వేకువను ఆరగించడు
ఈ లిప్తలో సమాజం మౌనవ్రతం చేపడుతుంది
అయినా మానవుడు ఏ గుహల్లోనూ తలదాచుకోడు.

బహుమతిగా ఇచ్చినవి.

ఏ మన్నాడు ఆ యువకుడు ?!

అతని మాటలే పదే పదే వినబడుతున్నాయి.

అద్దంలో తన గుండెల మీద జంధ్యం కనబడింది.

"యజ్ఞోపవీతం పరమం పవిత్రం..." శ్లోకం వచ్చు.. అర్థం అనవసరం. 'ఏది గౌరవ మిస్తుందో అది ముఖ్యం కానీ, దేన్ని ఎలా గౌరవించాలో అది ముఖ్యం కాదు' అన్న పద్ధతి మీద ఎదిగాడు ఆయన.

ఎనిమిదవ ఏట పంచశిఖలు.. ఉపనయనం.. గాయత్రి ఉపదేశం... ఏమిటి నేర్చుకున్నాడు ?! భువర్లోక, సత్యలోకాల నుంచి వచ్చే ధీ శక్తిని ఎప్పుడైనా తనను ఆవహించమని మనస్పూర్తిగా కోరుకున్నాడా ?! అహాన్ని నిజాయితీ అనే ధ్వజ స్తంభానికి కట్టి భగవదర్పణగా చేసే క్షణాలు అవి.

"ఊర్ధ్వ మూల మధః శాఖమ్..." రెండు చేతులూ ఆకాశం వైపు చూపుతూ శ్లోకం చదువుతూ వెలుతురు వాకిళ్లను వెతుక్కుంటూ వెళ్లే ఆ యువకుడు.

ఆ రాత్రి కలత నిద్రే.... కొడుకు ఆలస్యంగా వచ్చాడని తెలుసు.. అప్పుడు తను వెళ్లిమాట్లాడాలని ప్రయత్నించినా ప్రయోజనం లేదు.

***     **     ***     ***

మర్నాడు ప్రొద్దున్నే మరింత తొందరగా లేచి, స్నానం, పూజ ముగించుకుని అతని కోసం ఎదురుచూశాడు వెంకట్రమణయ్య.

అదే మేఘ గంభీరమైన ఆత్మకు మేలుకొలుపు లాంటి సుస్వరం.

ఆపాడు అతణ్ణే:

ఏ దిచ్చినా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నా డతను. సిద్ధంగా ఉంచుకున్న బియ్యం, డబ్బులు అతని సంచీలోకి జారవిడుస్తూ,

"మీరు ఉండేది ఎక్కడ ?" అని ప్రశ్నించాడు.

నవ్వా డతను.

"బంజరులో చెట్టు కింద..."

"వర్ష మొస్తే...."

"చిన్న పర్ణశాల ఉన్నది."

"ఎవ రుంటారు మీతో?"

"ఒక్కడినే..."

"మరి మీ ఒక్కరికీ ఇంత తిరిపెం.... ?"

"నా చుట్టూ చదువుకునే పిల్లలు ఒక పాతిక మంది ఉన్నారు. మే మందరం పండుకుని తింటాము.."

"ఎక్కడ ?"

"అక్కడే..." నవ్వుతూ చెపుతూ కదిలా డతను.

"మీరు మా ఇంటికి రేపు భోజనానికి రావాలి.." గభాలున అన్నాడు వెంకట్రమణయ్య.

"నేనా ?!"

"ఆ మీరే... ఇవ్వాళ ఏకాదశి, రేపు ద్వాదశి.."

"నేను బ్రాహ్మడిని కానే..." సూటిగా చూస్తూ అన్నా డతను.

ఖంగు తిన్నాడు వెంట్రమణయ్య. వెంటనే సర్దుకుని, "బ్రాహ్మడు.. అంటే అర్థం ఏమిటి ? లోకా సమస్తాః సుఖినోభవన్తు..." అనుకునే మీ కన్న బ్రాహ్మణత్వం ఎవరికి ఉన్నది ?! మేము ఏ దిచ్చినా ఒప్పుకుంటా నన్నారు. మరి ఈ ఆహ్వానం ?!"

అతను నవ్వుతూ వస్తానని తల వంకించాడు.

***     ***     ***     ***

"రంగా! ఇవ్వాళ మధ్యాహ్నం నువ్వు ఇంటికి భోజనానికి రావాలిరా!"

ఎందుకు నాన్న గారూ! కొంచెం బిజీగా ఉన్నానే... తప్పని సరైతే వస్తాను.." కోడలు అందించిన కాఫీ తాగుతూ అన్నాడు కొడుకు రంగారావు.

"రావాలి.. ఇవ్వాళ నీ కొక విచిత్రమైన వ్యక్తిని చూపిస్తాను. నువ్వు చూడాలి. అతను మ నింటికి భోజనానికి వస్తున్నాడు."

"నిజంగానా ? మీకే అలా అనిపించింది అంటే చూడవలసిన వ్యక్తే, మనకు ఉపయోగించే వ్యక్తే అ య్యుంటాడు. ఎవరు ఛీఫ్ సెక్రటరీయా, హెూం మినిష్టరు గారి అబ్బాయా, లేక ప్రధానమంత్రి పి.ఏ.నా ?!"

"ఏ శ్లైవరూ కారు."

"మరి ? ఓహెూ.. నా ప్రమోషన్ కోసం పై వా ళ్లెవరికో పార్టీ ఇవ్వాలి అన్నారు. వాళ్ల తాలూకానా ?! తప్పకుండా వస్తాను." వెళ్లిపోతూ అన్నాడు కొడుకు.

"క్కాదురా! ఏ శ్లైవరూ కాదు..." అతని గొంతులో ఆర్తికి ఉలిక్కిపడింది కోడలు.

మన స్సెంత చిత్రమైంది! అది ఒకే సమయంలో పరి పరి విధాల ఆలోచించ గలదు. తిరిపెం ఎత్తే ఆ వ్యక్తి తన కొడుకు చెప్పిన జాబితాలో ఏ ఒక్క వ్యక్తి నీడలో నిలబడటానికి కూడా అర్హుడు కాడేమో ఆర్థిక స్థాయి రీత్యా! కానీ అతనిని వీళ్లతో పోలుస్తూంటే ప్రాణం చివుక్కు మంటోంది ఎందు కనో! వీ ళ్లంతా ప్రజా ప్రతినిధులు. నిజమే కానీ, అతను... ప్రతి ముంగిట నిలిచి, సత్సంకల్పంతో 'వైబ్రేషన్స్' కల్పించే వ్యక్తి.. అతని దీక్షలో నిజాయితీ ఉన్నది.

అదే సమయంలో మనస్సు మరొక విషయానికి కూడా బాధ పడింది.

తను తన బిడ్డ దృష్టిలో, లోకం దృష్టిలో తనకు ఉపయోగించని పని ఏదీ చెయ్యి డన్న ఒక భావన కలిగించాడా ?! ఇన్నేళ్ల నిండు జీవితం తరవాత ఇదేనా తనను గురించి ప్రపంచం అర్థం చేసుకునేది ?! మరి అతను ?


ఆయన తల తిరిగిపోయింది. ఎవ రితను ? ఎవరు ?

***     ***     **     **

మర్నాడు అతను, అతని జోలె సిద్ధం. పన్నెండు గంటలకు వస్తానని పైకి వెళ్లిపోయాడు.

మామ గారు వంట వాడిని ఇంత హడావిడి ఎందుకు పెడుతున్నారో బొత్తిగా అర్థం కాలేదు కోడలికి.

వచ్చే వాడు ఒక్కడు. పైగా 'మాదా కబళం' కేసు. వచ్చా డతను.



## ఎరువు

ఆదర్శం వేరని
ఆచరణ వేరని
వేరు పరచింది మీరే!
ఆచరించి చూడు
ఆదర్శమూర్తివై నిలిచిపోదువు
అపుడు నీవూ ఒక గురజాడవే!!

ఏ కులంలో పుట్టి
ఏకలవ్యుడు విలు విద్య నేర్వ గల్గె?
ఏ కులములో జనియించి శబరి
రామచంద్రుని కరుణకు పాత్రు రాలయ్యె?
ఏ కులములో ఉదయించి వాల్మీకి
రామాయణము రచించ గల్గె?

వ్రాతలో ఎర్రదనం అద్దకోయి!
చేతలో చూపించు సిందూరం!

దేవీ సులోచన

అతను వ్రధాన ద్వారం దాటి లోపలికి అడుగుపెట్టగానే, "మొన్న మీరు పాజిటివ్ ఎనర్జీ గురించి చెప్పారు. మీ వంటి వారి ఆలోచనే ఆశీర్వచనం. మా ఇల్లు బిడ్డ, పాపలతో కళకళలాడాలని దీవించండి." అన్నాడు వెంకట్రమణయ్య.

లోపల ఉన్న కోడలు ఆ మాటలకు ఉలిక్కిపడింది. మనను చివుక్కు మన్నది. ఏమి టీ మామగారి చాదస్తం?! అయినా, శంకరమఠానికి వెళ్లినా నంవత్సరాదాయం ఎంత? అక్కడి వాళ్లు ఎంత జేబులో వేనుకుంటున్నారు? అని ఆరాలు తీసే లోక్యుడు ఈయన. ఇ దేమిటి ఇవ్వాళ ఇంత బేలగా?!

అతణ్ణి కూర్చోబెట్టి, మంచినీళ్లు ఇచ్చే లోపల, వచ్చాడు టకటక బూట్లు శబ్దం చేనుకుంటూ కొడుకు రంగారావు.

"నాన్న గారూ! నాకు అనలే టైం తక్కువ. అతిథులు వచ్చారా? వాకిట్లో కార్లు లేవే.." అంటూ ఆ అవరిచితుణ్ణి చూసి ఆగిపోయాడు.

అతడు కూడా లేచి నుంచుని రంగారావును వరిశీలనగా చూస్తూ నిలబడిపోయాడు.

"మీరు.. నువ్వు... నువ్వు కృష్ణవు కదూ..." నందేహంగా అన్నాడు రంగారావు.

"మీరు... రంగా..." అతడు మాట పూర్తి చెయ్యకముందే - "ఒరేయ్ కృష్ణా!" అంటూ రెండు చేతులూ చాపాడు రంగారావు. ఒకరి కౌగిలిలో ఒకరు ఇమిడిపోయారు.

ఆ ఇద్దరి వంకా చూస్తూ నిలబడిపోయాడు వెంకట్రమణయ్య. ఇతడు కృష్ణా?! రంగారావుతో చదువుకున్న కృష్ణ. ఆంధ్రా యూనివర్సిటీలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో రీసర్చ్ స్కాలర్ అతను.

"ఓరి భగవంతుడా!" ఒక్క సారిగా కదిలిపోయాడు వెంకట్రమణయ్య.

ఏ వేవో ఆలోచనలు... మ రేవేవో జ్ఞాపకాలు.

"ముందు భోజనాలకు పదండి."

లోపల నుంచి తెర తొలగి మళ్లీ మూసుకున్నది. తలుపు వక్కన ఇత్తడి ఫ్లవర్ వాజ్ తొట్రుపాటుకి కిందపడింది.

'కోడలు లేదా నాన్నా!" భోజనాల దగ్గర రంగా తండ్రిని అడిగాడు.

"ఒంట్లో బాగాలేదని... ఇప్పుడే వెళ్లి వడుకుంది..."

"అయినా, అంత చదువు చదివి, అంత ఉన్నత కుటుంబంలో పుట్టి. ఇ దేమిటిరా?! ఈ మాదా కవళం ఏమిటీ? ఆ స్టూడెంట్సుకు చదువు చెవ్పడం ఏమిటి? ఏమి టీ గోల?" చనువుగా అడిగాడు రంగారావు.

లోపల నుంచి రెండు చెవులు వ్రతి అక్షరం శ్రద్ధగా వింటున్నాయి. ఆ వ్యక్తి కంటి గుండా అనుభూతి వెల్లువ జలధారగా కురుస్తోంది.

"ఎంత చదువు? ఏం చదు విది? ప్రొఫెసర్ల దయ మీద, అభిమానం మీద ఆధారపడ్డ చదువు, ఇంత ఫీజు కట్టగలిగితే కానీ చెప్పని చదువు.. అప్పట్లో అది చాలా గొప్పగా అనిపించింది నాకు. జమ తరిగి, అప్పులు పెరిగే తరుణంలో నా చదువు వల్ల ఇంట్లో ఆఖరి ఖరీదు వస్తువులు కూడా నడిచిపోయాయి; ఏదో ఇంటర్వ్యూకు వెళ్లాలంటే డిపాజిట్టుతో నహా వెయ్యి రూపాయలు కావలసి వచ్చాయి.

"అప్పుడు ఏం తాకట్టు పెట్టానో తెలుసా రంగా! మా అమ్మ ప్రాణం... నా కోసం, మా ఇంట రెండు తరాలుగా ఉన్న జలతారు జరీచీర. కళ్ల నీళ్లతో నా చేత పెట్టింది మా అమ్మ. దాన్ని ఒక మధ్యవర్తి ద్వారా కలిగి నింటి వారికి అమ్మించాను. కానీ, ఈ వరిస్థితి నా చేత చాలా ఆలోచింప చేసింది. ఈ బ్యూరోక్రసీలో చదువు, ఉద్యోగం రెండూ ఇబ్బందే. ఏవో అత్యంత విలువైనవి తాకట్టుపెట్టి ఈ బానినత్వం కొనుక్కోవాలా? అనిపించింది. ఒక విద్యావంతుడికి వెయ్యి రూపాయల నహాయానికి సెంటిమెంటు తాకట్టు పెట్టించే ఈ వ్రపంచం డెస్మండ్ మారిస్ అన్నట్లు "మనుమల జూ" అని అర్థమైంది.

"అమ్మలో రాచరికపు అమాయకత్వం - ఆ జరీ చీరతో మంచాన వట్టించింది. కనీసం అమ్మ నన్నా బ్రతికించుకుందామని, ఆ జరీ చీర కోసం విశ్వ వ్రయత్నం చేశాను. కానీ దాన్ని తాకట్టు పెట్టుకున్న వారు నాలుగింతలు ధర అడిగారు. అమ్మ మంచాన వట్టి మరి లేవలేదు. ఈ విశాల వ్రపంచంలో నేను ఒంటరివాణ్ణి అయ్యాను."

గదిలో కాస్సేపు నిశ్శబ్దం తాండవించింది. అందరి మనన్సులు అతని కథతో బరువెక్కిపోయాయి.

"ఆ తర్వాత?" కుతూహలంగా అడిగాడు రంగారావు. అతను ఏ కష్టం లేకుండా చదువుకున్నాడు. అంతే కాదు. చదువు విలువ తెలియనక్కర్లేకుండా చదువుకున్నాడు.

"డబ్బు నంపాదించడం కష్ట మేమీ కాదు - ఇలా నంపాదించాలీ అన్న నియమం లే నప్పుడు... ఈ నత్యాన్ని తరువాత జీవితం చాలా చేదు అనుభవాలతో నేర్పింది."

"కాస్సేపు వడుకుంటాను బాబూ..." వెంకట్రమణయ్య మెల్లిగా లేచి వాళ్ల మాటలు వినబడేటట్లు వక్క గదిలో వడుకోడానికి వెళ్లాడు. ధారగా కారిపోతున్న కన్నీరు తుడుచుకుంటూ కోడలు గభాలున బైటకు వెళ్లిపోయింది.

ఏదో అడగబోయి ఎదురుగా లైఫ్ సైజ్‌లో ఎన్‌లార్జ్ చెయ్యబడ్డ భార్య ఫోటో చూస్తూ ఆగిపోయాడు ఆయన. పెద్ద వట్టుచీర, కుంకుమ బొట్టు, రవ్వల నగలు, నవ్వులో అహంకారం.

"ఎంత వని చేశావు మహాలక్ష్మీ!" మనిషితో మాట్లాడుతున్నట్లు అప్రయత్నంగా అనేశాడు వెంకట్రమణయ్య.

ఆయనకు గతంలో ఆ నంఘటన కళ్లకు కట్టినట్లు గుర్తుకు వస్తోంది.

"జమిందారులింటి వట్టు చీర టండీ... తాకట్టు కోనం ఎవడో తెచ్చాడు. అంతా వెండి జరీయే. కొంటే ముప్పై వేలు పై చిలుకే. బేరం ఆడి వెయ్యి రూపాయ లిచ్చి వంపేశాను." నంతోషంగా చెప్పింది. ఆ మోజులోనే ఆ వట్టు చీర కట్టుకుని, నగకట్టు దిగేసుకుని జమిందారిణిలా ఫీలై పోయి ఫోటో కూడా తీయించుకున్నది.

ఆ తరవాత వది రోజులకే, "ఏ మండోయ్..

[తరువాయి ౩౦వ పేజీలో]



## కనురెప్పల క్రింద మృత్యువు

కన్రెప్పల కొమ్మలపై నుండి
ఎగిరిపోయిన వక్షి
ఆకాశపు చెట్టుకు వేలాడే -
చంద్రబింబాన్ని
రోజుకో కొన్త పొడుచుకు తిని
చివరకు చీకటినే మిగిల్చింది.

అమ్మ గర్భంలో నాతోపాటు
ప్రేమగా పెరిగిన కన్నీటి వండు -
చిట్లిపోయింది.

ఈ రాత్రి నా జ్ఞాపకాలను
మనను అగాధాల్లోకి
వేజేతులా నెట్టేస్తున్నాను.
ఇక చంద్రుడూ ఒంటరివాడే
నేను, నా కన్నీరు ఒంటరివే.
నీకు తెలీదుగానీ
చిరు చేతులతో గుండెను
కొబ్బరాకు బూరగా చుట్టి
దాని మొదళ్లలో గుచ్చిన తుమ్మ ముల్లు
ఇప్పటికీ విషాద గీతాన్ని పాడుతూనే ఉంది.
దాన్ని మనసారా నృజించడానికి -
ఎవరూ లేరు.
నే నెక్కిన నిద్రెరుగని గుడ్డి గుర్రం
చీకటిని దౌడు తీయిస్తుంది.
ఇప్పటికిది రాత్రి రెండో జాము
ఇక్కడే అలనటగా రెప్పవాల్చానా
నన్ను
పాడె మీద బలవంతాన మోనుకుపోయే వాళ్లే
వీళ్లంతా!

రాం

( ఉపాసన 28వ పేజీ తరువాయి )

ఇది విన్నారా!! ఆ చీర అమ్మిన అబ్బాయి మళ్లీ ఆ చీర కావా లంటున్నాడట. అమ్మిన వాడు వచ్చి చెపుతున్నాడు. నాలి గింతలు ఖరీదు అడిగాను. సాయంత్రం లోపల డబ్బుతో రాకపోతే కరిగించేస్తానని బెదిరించాను. కంసాలిని రమ్మనండి...'' అన్నది.

భార్య చిన్న చిన్న కక్కుర్తులకు, బుల్లి బుల్లి పాపాలకు, పుల్ల విరుపు మాటలకు అలవాటుపడడం ఆచారాల్లో ఒకటిగా అలవాటు చేసుకున్న మొగవాళ్లలో వెంకట్రమణయ్య ఒకడు.

ఆ పట్టు చీర... కరిగించబడి వెండి గిన్నెగా రూపాంతరం చెందింది. "మన మనుమడికి అన్నప్రాశన దీంతోనే చేద్దాం'' అనుకునే ఆవిడ శాశ్వతంగా ఉండలేదు.

కానీ ఆవిడ కిరాతకం ఈ కుర్రాడి జీవితాన్నే మార్చేసింది. తన రాజరికపు ఆఖరు కుదుళ్లు కదిలిపోయాయన్న భ్రాంతితో, ఆ చీరతో పాటే చనిపోయింది రాజ్యాలు పోయినా, రాచరికంపోని ఒక జమిందారిణి.

కళ్ల ముందు నల్లగా కాలిపోయిన జరీ చీర దృశ్యం, నిద్ర పట్టక, లేచి మెల్లగా హాల్లోకి వచ్చాడు ఆయన.

"నా అనుభవాల వలన జీవితపు విలువల పట్ల చాలా మార్పు వచ్చింది, రంగా! లెక్చరర్ను అయితే పిల్లలకు పాఠాలు చె ప్పచ్చు. కానీ, ఉద్యోగం నాకు కాదు... కానీ, అది విద్యా దానానికి ఆటంకం కాదుగా.. జ్ఞానం తెచ్చుకోవడానికి, యూనివర్సిటీలే అక్కరలేదు అని అర్థమైంది. నేను చదువుకున్న సైన్సు నాకు చాలా నేర్పింది.

"మన ముని వేళ్లలో యాంటీనాల వంటి శక్తివంతమైన నాడీ మండలం ఉన్నది. అది ఆకాశం నుంచి అక్కడ నిక్షిప్తమైన ఎనర్జీని తీసుకో గలదు. రెండు చేతులూ పైకెత్తి. ఆ ఎనర్జీని ప్రార్థిస్తే, మనలోకి ఆ అమృత వర్షిణి లాంటి శక్తి వస్తుంది. అది దాచుకోవాలనో, నిక్షిప్తం కావాలనో ప్రయత్నిస్తే లాభం లేదు. ఆ శక్తిని పంచాలి. ఏ యూనివర్సిటీ చెప్పని వెన్నో నేర్చుకున్నాను. అవన్నీ నా దగ్గరకు వచ్చే వాళ్లకు నేర్పుతున్నాను.''

• "ఏమిటిరా ఈ పిచ్చి?! నా కేం అర్థం కావడంలేదు. జీవితంలో జ్ఞానానికే చో టున్నది అన్నట్లు బ్రతుకున్నావు... ఇందాకటి నుంచి నువ్వు అన్నీ అవ్వే మాట్లాడుతున్నావు. మరి పెళ్లి... పిల్లలు?''

"అవన్నీ కూడా "భిక్షలా'' మనని కనికరించాలి కానీ, మనం భిక్షమెత్త కూడదురా! నేను కోరుకున్న అమ్మాయి, నేను దేశాటనం పట్టినప్పుడు, మ:౯ రా ననుకుని మరొక డబ్బు గల వా రింటి కోడ లయిందట. నా తల్లి పోయింది. డిగ్రీ అర్థం లేనిదైంది. కానీ, నా చుట్టూ నా బోటి వా రెందరో.. వా రందరికీ నేను చెయ్య గలిగిందే చేస్తున్నాను అంతే.''

"గురుకుల మన్న మాట..'' కుర్చీలో చేరగిల బడుతూ అన్నాడు వెంకట్రమణయ్య.

"అబ్బే.. అదేం లే దండీ.. విద్య నేర్చుకుంటాను అన్న వాడికి అక్కడ అన్నీ దొరుకుతాయి. అంతే.''

"మరీ అంత దినదిన గండంగా... పోనీ, గవర్నమెంటు ద్వారా ఏదైనా ఎయిడూ అదీ..'' అన్నాడు వెంకటరమణయ్య.

గట్టిగా నవ్వాడు కృష్ణ.

"ఎందుకూ? అవి మా బోటి వాళ్లకు కాదు. అయినా, ఈ తృప్తి చాలు నాకు.''

"తృప్తి... ఒరేయ్! నీ కన్నా కొన్ని వందల రెట్లు అధికం ఉన్నది నాకు. అందమైన భార్య, మంచి ఉద్యోగం, బోలెడు ఆస్తి, సంఘంలో పలుకుబడి... అయినా నువ్వు చెపుతున్న "తృప్తి'' అది లే దనిపిస్తుందేమిటిరా?! ఏదో చికాకు...'' ఎక్కడో చూస్తూ అన్నాడు రంగారావు. మామూలు పరిస్థితుల్లో ఇలా మాట్లాడే అంత బలహీనుడు కాదు రంగారావు. కానీ "కృష్ణ'' సమక్షంలో అతనికి దాచుకోవా లనిపించలేదు.

"కారణం నాకు తెలిసి ఒకటీ...మనకు చిన్నప్పుడు గోలీకాయల మీద కోరిక పెద్ద వాళ్లమైన తరవాత ప్రమోషన్ మీద, పాల రాతి బంగళా మీద, మరింత పొడుగాటి కారు మీదా అలా అంచలంచలుగా పెరుగుతుంది. కావలసిన వస్తువులు మారుతున్నాయి కానీ "కోరిక'' మాత్రం మామూలే. దొరికిన తృప్తి, దొరకని అనంతృప్తి కూడా ఈ 'కోరిక' చుట్టూ పరుధులే.

"మరి మనకు కావలసిన వస్తువుల వల్లే ఈ కోరిక, అనంతృప్తి అంటావా?!''

"కా దేమో.. ప్రపంచం అంతా సమృద్ధిగానే ఉన్నది. దానితో మనకు పేచీ లేదు. సమస్య "నాకు కావాలి'' అనుకుంటేనూ, ఆ తరవాత "నాకే ఉండాలి'' అనుకుంటేనూ వస్తోందేమో. ఏది మనకు అవసరమో అది ఎప్పుడూ ఉంటుంది. ఏది మనకే కావాలని కోరుకుంటామో, అది దుఃఖాన్ని ఇస్తుంది.''

"ను వ్వేదైనా ఉపాసన చేస్తున్నావా బాబూ?'' అప్యాయంగా అడిగాడు వెంకట్రమణయ్య.


"ఉపాసనా!! బావుంది. ఒకప్పుడు ఆ పేరు నాకు చాలా చాలా ఇష్టం. ఉపాసన.. హుఁ! అదేనేమో నేను చేసేది. ఎక్కడో ఉండే మహాశక్తిని ఈ ప్రపంచాన్ని పునీతం చెయ్యమని అడగడం ఒక వేళ ఉపాసనే అయితే...''


"ఏమిటిరా ఈ మెటాఫిజికల్ నాన్సెన్స్?! ఇ దంతా నిజమంటావా?!'' రంగారావు సీరియస్గా అడిగాడు.

ఇలాంటి మాటలు నిజమైతే, మామూలుగా ఉద్యోగాలు, ప్రమోషన్లు, సంపాదనలు, లంచాలు, ప్రపంచ ధర్మాలు.. వీటన్నిటికీ అర్థం ఉండదు మరి. అందుకనే ఎప్పుడూ ఒక తెగ మనుమలు

## గాజునౌక

హృదయం ఒక ఆశ్రమం
ప్రేమ యోగ సాధనం
కాలం దావానలం
మనుగడ హాలాహలం
జీవం ఒక ప్రవాహం
ఒడుదొడుకుల వరదల్లో గాజునౌక దేహం
ఆరిన ఈ కొవ్వొత్తులు జ్ఞాపకాల ధ్వజాలు
దేహంలో దాహంగా జ్వలించే ప్రేమ జ్యోతి
అధర ద్వయ ద్వారంలో నిలిచెనై చైత్రగీతి
గడ్డి వరక గూటిలోన పక్షులమై బ్రతుకుదాం
ప్రేమ తంత్రులను మీటే గీతికలై ఎగుధుదాం
గగనంలో నీలి స్వప్న స్వర్గంగా నిలుద్దాం ●





## ఆ - శ్రమ

జనన మరణాలు ఎవరినీ సంప్రదించవు
శరీరాల్ని సృజించడానికి ఆత్మల్ని
అందులో బంధించడానికి -
దేశం సందేహంగా మారుతుంది
ప్రాణంగా కలిసి ఉండే పంచ భూతాలు విడిపోతే
చావు బ్రతుకులు ద్విపదగా సాగే మన బ్రతుకు
కరువులో అరువు -
అరువ్! దేవుడు పెట్టుబడిగా సాగే
పరిశ్రమే ఆశ్రమం అని
నల్ల ధనానికి తొడిగిన దేవతా వస్త్రమే మతం అని
ధరిత్రిని అరిషడ్వర్గాగ్ని గుండంగా మార్చారని -
కానీ మనుగడ కోసం శ్రమించే
ఆ శ్రమజీవులకు శ్రమే ఆశ్రమం అని
శ్రమే సాధనా యోగం అని -

సాత్యకి

ఇవి లే వనక తప్పదు ! రంగారావు ఆ తెగ మనిషి.

"నా నమ్మకం నాది రంగా. ఇవ్వాళ్టి సైన్టిస్ట్ క్వార్క్స్ విడగొట్టలే నంవచ్చు. కానీ, నా దృష్టిలో మంత్రానికి, అంతకన్న గొప్ప వాటితో నాకు తెలిసీ క్వార్క్స్ బ్రేక్ చేసినప్పుడు ఆకుపచ్చ, ఎరుపు, నీలం ఎనర్జీ పార్టికల్స్‌గా మారుతాయి. అక్కడే మేటర్ ఎనర్జీ అవుతుంది. ఆ టెక్నిక్‌ను జీవితంలోకి అనువదించాలని ప్రయత్నిస్తున్నాను. మరి నాన్న గారు అన్నట్లు దీని పేరే 'ఉపాసన' అయితే..." నవ్వుతూ అతను మాట పూర్తి చెయ్యలేదు. ఘల్లున మ్రోగాయి కర్టెన్‌కు ఉన్న మువ్వలు.

"నా పేరు ఉపాసన.. నేను ఈ ఇంటి కోడలిని.." అతని కళ్ల ముందు నిలబడిన ఆ యువతి అపురూప సౌందర్యరాశి.

"ఈవిడ నా భార్య ఉపాసన.."

మౌనంగా చూశా డతను... నన్నగా నవ్వుకున్నాడు.

"మీకు నేను గుర్తు లేనా?!" కవ్వింపు గొంతుకలో దాచుకుంటూ మామూలుగా అడిగినట్లు అన్న దామె.

ఆ మాటల్లో ఒకప్పుడు తనను ప్రేమించి, ఆరాధించి, పిచ్చివాడైపోయిన కృష్ణను గుర్తించిన విరుపు ఉన్నది.

"గుర్తు లేకేం? మర్చిపోతేగా.. ఇంక నేను బయలుదేరతాను, రంగా..." లేచా డతను ఏం జరగనట్లు.

"నీకు...నీకు నే నేం చెయ్యగలనురా? ఏం చెయ్యాలి చెప్పు..." అతని రెండు చేతులూ పట్టుకుని ఆర్తిగా అడుగుతున్నాడు రంగారావు.

"నా కేమీ వద్దు."

"నిజంగానా?"

"ఆఁ నిజంగా! వీ లైతే నా తృప్తి నీకు ఇచ్చి వెళ్లాలని ఉన్నది. కానీ, అది నీకు నువ్వే సంపాదించుకోవలసింది.. వస్తాను."

"బాబూ! కృష్ణా!" ఆర్తిగా వినబడింది వెంకట్రమణయ్య గొంతు.

వెనక్కు తిరిగా డతను.

"ఇదుగో ఈ వెండి గిన్నె మా కానుకగా, జ్ఞాపకంగా తీసుకు వెళ్లు... " అతని సంచిలో వేస్తూ అన్నా డాయన.

ఏదో అవరాధానికి క్షమాభిక్ష దొరికి నట్లున్నది ఆయన తీరు. ఆ కంటి తీరు.

దాని వంక ఒక్క క్షణం పరిశీలనగా చూశాడు కృష్ణ.

మెల్లిగా సంచిలోనించి బైటకు తీసి,

"బాబూ గారూ! మీ ఇంట పుట్టబోయే చిన్న బిడ్డకు ఇది నా కానుకగా ఇవ్వండి...." అంటూ కన్నార్పకుండా తన వైపే చూస్తున్న ఉపాసన పట్టిన దోయిలిలో పెట్టా డతను.

అందరికీ నమస్కరించి వెళ్లిపోయాడు.

"ఊర్ధ్వ మూల మధః శాఖమ్..."

గాలిలో మౌనంగా అతడు చదివే శ్లోకార్థచ్ఛాయలు.

వాకిట్లోకి అతణ్ణి సాగనంపడానికి వచ్చారు తండ్రీ కొడుకు.

మధ్య దారిలోనే ఆగిపోయింది ఉపాసన. వెలుగులోకి వెళ్లిపోతున్నా డతను.

వెనక్కు తిరిగి చూసింది.

పెద్ద మేడ, రెండు కార్లూ, బరువైన మంగళ సూత్రాలు : ఇవన్నీ, ఇవన్నీ ఎంత అర్థ రహితమైనవి?!

ఎండ పడి ఆమె చేతిలో వెండి గిన్నె మెరుస్తోంది.

అప్రయత్నంగా ఆకాశం వంక చూసి ందామె.

"ఊర్ధ్వ మూల మధః శాఖమ్..."

---

"అంకితం"

---

"కృష్ణ" జీవితపు పద్ధతిలో అర్థాన్ని గురించి నాకు చెప్పిన వ్యక్తికి...

**జలంధర**





**Get Richer... Quicker..!**

NEW WAVE HOME APPLIANCES (REGD.) DELHI WISHES TO APPOINT TOWN-WISE DISTRIBUTORS & SALES EXECUTIVES TO GET ORDERS FROM BULK BUYERS & TO APPOINT DEALERS FOR OUR DISTRIBUTORS IN ALL TOWNS OF A.P. FOR THEIR JAPANESE QUALITY SHEETAL APPLIANCES. WHO WANT TO EARN Rs. 1/2 LAKH TO 2 LAKHS AND MORE WITHIN A YEAR BY GETTING AT DISTRIBUTOR PRICES WITH AN INVESTMENT OF Rs. 25,000 TO 1 LAKH MAY CONTACT OUR MARKETING AGENTS FOR A.P. WITHIN 10 DAYS.